# హైదరాబాద్ గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

- అన్ని స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తాం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి
- ఫ్లై ఓవర్లు పూర్తిచేయని అసమర్థ కేంద్రమంత్రిని ప్రజలు నమ్మరు
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల్లో అద్భుతమైన స్పందన
- హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



బంజారాహిల్స్, అక్టోబర్ 19 : తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాగంటి గోపీనాథ్ మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల్లో అద్భుతమైన స్పందన లభిస్తుందన్నారు. గ్రేటర్ పరిధిలో ఇటీవల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మరో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గానికి 3వేలమందికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల సాయం అందించేందుకు ప్రొసీడింగ్స్ అందించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో ప్రస్తుతం గోషామహల్ మినహా అన్ని సీట్లలో బీఆర్ఎస్‌తో పాటు ఫ్రెండ్లీ పార్టీ ఎంఐఎం ఎమ్మెల్యేలు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో గోషామహల్ సీటును కూడా గెలుచుకొని క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### కిషన్ రెడ్డి కాదు.. కుర్‌కురే రెడ్డి

సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా పనిచేస్తున్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ జిల్లాకు చేసింది ఏమీ లేదన్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. కరోనా కష్టకాలంలో జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేలు పేదల కోసం నిత్యావసర వస్తువులు, ఆహారం పంపిణీ చేస్తుంటే కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి మాత్రం కుర్‌కురే ప్యాకెట్లు పంపిణీ చేసిన విషయాన్ని నగర ప్రజలు మర్చిపోలేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలు తీర్చామని, కేంద్ర ప్రభుత్వం హయాంలో చేపట్టిన ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లు ఇప్పటికీ పూర్తికాకపోవడం బీజేపీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు.

### ప్రపంచంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని పేదలంతా సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్నారని, ఉన్నత విద్యావంతులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు గత తొమ్మిదిన్నర ఏళ్లలో మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ సాధిస్తున్న అభివృద్ధికి మద్దతు పలుకుతారన్నారు. పదేళ్ల కిందట హైదరాబాద్‌లో ఉన్న కరెంట్, ట్రాఫిక్, మంచినీటి కష్టాలు, మత కల్లోలాలు బీఆర్ఎస్ పాలనలో మాయమయ్యాయని తెలిపారు. ప్రపంచంలోనే హైదరాబాద్ నగరానికి మోస్ట్ లివబుల్ సిటీగా గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌కు ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వచ్చాయని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇటీవల విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సౌభాగ్యలక్ష్మి, సన్నబియ్యం, కేసీఆర్ ఆరోగ్య భీమా, రూ.5లక్షల జీవిత భీమా తదితర పథకాలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

- అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- సనత్‌నగర్‌లో జోరుగా సాగుతున్న గడపగడపకు పాదయాత్ర



గడపగడపకు పాదయాత్ర నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీకి 50 ఏండ్లు అధికారం ఇస్తే ఏం చేసిందో చెప్పాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేయలేనోళ్లు ఇప్పుడు కొత్తగా గ్యారెంటీ, వారంటీ అంటూ వస్తున్నారని మండిపడ్డారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో గడపగడపకు పాదయాత్ర కార్యక్రమంతో మంత్రి తలసాని కాంగ్రెస్, బీజేపీ పార్టీల తీరును ఎండగట్టారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ నేతలకు ప్రజలు గుర్తుకువస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి బీజేపీ నేతలు తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఇక్కడి నుంచి గెలుపొంది ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా, మంత్రులుగా చేసిన వారు సైతం చేయలేని అభివృద్ధి పనులను రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో చేసినట్లు చెప్పారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, మూడవ సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

## మహేశ్వరంలో కాంగ్రెస్, బీజేపీ ఖాళీ

### మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

బడంగ్‌పేట, అక్టోబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలు ఖాళీ అవుతున్నాయి. జల్‌పల్లి, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌ల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా ప్రగతి గడపకు చేరవేశామని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, కార్పొరేటర్లు భూపాల్‌రెడ్డి, గౌరీశంకర్, గజ్జల రాంచందర్, బాలమఉణి, అనిల్ కుమార్, జల్‌పల్లి మాజీ సర్పంచ్ సూరెడ్డి క్రిష్ణారెడ్డి, అర్జున్, జనార్ధన్, దూడల శ్రీనివాస్, నాయకులు సత్తిరెడ్డి, నగేశ్ ముదిరాజ్, గోపాల్ రెడ్డి, రవి, దిండు భూపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ దొందు దొందే

### ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే దానం నాగేందర్

హిమాయత్‌నగర్, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని దుర్బుది కాంగ్రెస్, బీజేపీ నాయకులదని, ఈ రెండు పార్టీలు దొందు దొందే అని ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం హైదర్‌గూడలో హిమాయత్‌నగర్ డివిజన్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఇక్కడ చేపట్టిన పనులు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకులేవని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతున్నారని ఆరోపించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.



హైదర్‌గూడలోని ఎంఏ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్



మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కరీంగూడ కాంగ్రెస్ నేతలు

## అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

### మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

కీసర, అక్టోబర్ 19 : మేడ్చల్‌లో తాను చేసిన అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కందాడి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కీసర మండలం కరీంగూడ, రాంపల్లిదాయర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలంతా మళ్లీ సీఎం కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని, మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీ ప్రచారానికి విశేష స్పందన

### భర్తకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న సతీమణి

కొండాపూర్, అక్టోబర్ 19 : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్, ప్రేమ్‌నగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కాగా ప్రజలు స్వచ్ఛందంగా తమ మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనంటూ, వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గాంధీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కానుకగా ఇస్తామంటూ ప్రకటించారు. అదేవిధంగా చందానగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలాదేవి, కార్పొరేటర్ మంజులారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాదర్, కరీం, జహీద్, ఖలీం, మహేందర్, శ్రీనివాస్, తిరుపతి, రజనీకాంత్, కృష్ణ యాదవ్, మహ్మద్ అలీ, గబ్బర్, ఇమామ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



చందానగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలాదేవి, కార్పొరేటర్ మంజులారెడ్డి